పత్రికాప్రకటన కాకినాడ మార్చి 20, 2019.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఎనిమిది కేంద్రాల నుండి పోలింగ్ పార్టీలు

ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఎన్నికల అధికారి మరియు కార్తికేయమిశ్రా

ఈ నెల 22వ తేదీ ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ స్థానానికి జరగనున్న పోలింగ్ కోసం బుధవారంనాడు ఉభయగోదావరి జిల్లాలోని ఎనిమిది కేంద్రాల నుండి పోలింగ్ పార్టీలు సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటాయని కలక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. బుధవారంనాడు కాకినాడ కలక్టరేట్ నుండి ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై రెవెన్యూ డివిజనల్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరేన్స్ లో కలక్టర్ మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ కోసం తూర్పుగోదావరి జిల్లాలో ఏడు రెవెన్యూ డివిజనల్ కేంద్రాలు, పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి ఏలూరులోని సిఆర్ఆర్ డిగ్రీ కళాశాల నుండి పోలింగ్ పార్టీలు బయలుదేరతాయని అన్నారు. ఈ పోలింగ్ నిర్వహణ కోసం తూర్పుగోదావరి జిల్లాలో 33 సెక్టారల్ అధికారులు, 33మంది రూట్ అధికారులు, పశ్చిమ గోదావరి జిల్లాలో 14 సెక్టారల్ అధికారులు, 18 మంది రూట్ అధికారులు ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ పార్టీలను తరలించే పనిలో వుంటారని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 193 పోలింగ్ కేంద్రాలు తూర్పుగోదావరిజిల్లాలో, 139 పోలింగ్ కేంద్రాలు పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం 332 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలక్టర్ తెలిపారు. పోలింగ్ నిర్వహణకు 868 మంది తూర్పుగోదావరి జిల్లాలో, 626 మంది మొత్తం 1494మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని అన్నారు. పోలింగ్ సిబ్బంది తాము పనిచేసే పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోనేలా చర్యలు చేపట్టామని కూడా కలక్టర్ తెలిపారు. సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై కలక్టర్ మాట్లాడుతూ ఓటరు నమోదుపై ఫారం-6 మినహా, మార్చి 10వ తేదీ వరకు వచ్చిన క్లైయిమ్‌లు, అభ్యంతరాలను వెంటనే పరిష్కారించాలని కలక్టర్ సూచించారు. ఎన్నికల కమీషన్ ఓటర్ల తుది జాబితా రూపొందిస్తుందని, ఈ జాబితాలను ప్రతి నియోజక వర్గానికి 30 కాఫీలు చొప్పున పంపిణీ చేస్తామని అన్నారు. ఈ వీడియోకాన్ఫరేన్స్ లో రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, డిఆర్ఓ ఎమ్.వి.గోవిందరాజులు, జిల్లాలోని వివిధ నియోజక రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

(ఎన్నికల మీడియా సమాచార కేంద్రం, కలెక్టరేట్)